కాలనీ సమస్యలు పరిష్కరించాలి

కార్పొరేటర్ శ్రీవాణికి సమస్యలు వివరిస్తున్న వెంకటసాయినగర్ వాసులు

రామంతాపూర్,జనవరి 2: రామంతాపూర్ డివిజన్ పరిధిలోని వెంకటసాయినగర్ కాలనీవాసులు గురువారం కార్పొరేటర్ బండారు శ్రీవాణి వెంకట్‌రావును కలిసి సమస్యలను వివరించారు. రోడ్లు, డ్రైనేజీ , విద్యుత్‌దీపాలు తదితర సమస్యలు పరిష్కరించాలన్నారు. అధికారుల దృష్టికి తీసుకెళ్లి సమస్యలను పరిష్కరిస్తామన్నారు. అనంతరం కార్పొరేటర్‌కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో కాలనీ అధ్యక్షులు నిరంజన్ గౌడ్,రమేశ్‌గౌడ్, నారాయణగౌడ్,బాలయ్య,సత్యనారాయణ, పుల్లయ్య,నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

కమ్యూనిస్టు సైద్ధాంతిక తత్వవేత్త ఏబీ బర్ధన్

ఏ.బి.బర్ధన్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పిస్తున్న జిల్లా సీపీఐ నాయకులు

కాప్రా,జనవరి2: సీపీఐ జాతీయ నాయకులు దివంగత ఏ.బీ. బర్ధన్‌ను 'కమ్యూనిస్టు సైద్ధాంతిక తత్వవేత్త'గా సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు వి.ఎస్.బోస్ అభివర్ణించారు. గురువారం కాప్రా ఈసీఐఎల్ కమలానగర్‌లోని నీలం రాజశేఖర్‌రెడ్డి భవన్‌లో ఏబీ బర్ధన్ 9వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళుర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సీపీఐ నాయకులు దామోదర్‌రెడ్డి,శంకర్‌రావు, ఏఐవైఎఫ్ ధర్మేంద్ర, టి.సిత్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

కారు బోల్తా ..తప్పిన ప్రమాదం

మల్కాజిగిరి, జనవరి 2: కారు బోల్తా పడిన ఘటన అల్వాల్ పోలీస్ స్టేష న్ పరిధిలో జరిగిం ది. స్థానికుల కథనం ప్రకారం... మచ్చబొల్లారం డివిజన్ గణేష్‌నగర్‌లో ఉద యం కారు వేగంగావచ్చి అదుపుతప్పి బోల్తాపడింది. అదృష్టవశాత్తు కారులోని ఇద్దరు యువకులు చిన్న గాయాలతో ప్రాణాపాయం తప్పింది. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

చెంగిచెర్ల ఆర్టీసీ డిపోలో మాట్లాడుతున్న డిపో మేనేజర్ కే కవిత

కుషాయిగూడ ఆర్టీసీ డిపో సమావేశంలో మాట్లాడుతున్న ట్రాఫిక్ ఎస్ఐ మధు పాల్గొన్న డీఎం మహేష్.

రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన

బోడుప్పల్, జనవరి 2: అప్రమత్తంగా విధులు నిర్వర్తిస్తే రోడ్డు ప్రమాదాలను పూర్తిగా నివారించవచ్చని ఆర్టీసీ చెంగిచెర్ల డిపో మేనేజర్ కే.కవిత తెలిపారు. ఆర్టీసీ చెంగిచెర్ల డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల కార్యక్రమాన్ని ఘట్‌కేసర్ ట్రాఫిక్ ఎస్సై డి.మల్లయ్యతో కలిసి గురువారం ప్రారంభించారు. ప్రతి ఒక్కరూ కర్తవ్య దీక్షతో విధులు నిర్వర్తించి సంస్థకు పేరు తీసుకురావాలన్నారు. మద్యం, మాదక ద్రవ్యాలు తాగి డ్రైవింగ్ చేయటం ద్వారా ప్రమాదాలు జరిగి విలువైన ప్రాణాలను కోల్పోయే అవకాశం ఉందన్నారు.ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ మేనేజర్(మెకానికల్) సాయి సుబ్రహ్మణ్యం, సూపరిండెంట్(ట్రాఫిక్) వెంకటేశ్వర్లు, డిప్యూటి సూపరిండెంట్(ట్రాఫిక్) అరుణ లక్ష్మి, డ్రైవర్లు, డిపో సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో..

కాప్రా: కుషాయిగూడ ఆర్టీసీ డిపోలో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు గురువారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా ఆర్టీసీ సిబ్బందితో మావేశం నిర్వహించి రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ట్రాఫిక్ ఎస్ఐ మధు ఈ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ ఆర్టీసీ ప్రజాదరణ పొందిన సంస్థ అని, ప్రయాణికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని మంచి సేవలు అందజేస్తున్నారని అన్నారు. సిబ్బంది అప్రమత్తంగా విధులు నిర్వహిస్తూ ప్రమాదాలను జీరో స్థాయికి తేవాలని అని అన్నారు. కార్యక్రమంలో డిపో మేనేజర్ మహేష్, అసిస్టెంట్ మేనేజర్ ఆనందరావు, అసిస్టెంట్ మెకానికల్ ఇంజినీర్ వ్యాస్, సిబ్బంది పాల్గొన్నారు.

పలు డిపోల్లో జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాలు ప్రారంభం

కేటీఆర్‌ను కలిసిన ఉప్పల్ నేతలు

ఉప్పల్, జనవరి 2 : మాజీ మంత్రి కేటీఆర్‌ను ఉప్పల్ నియోజకవర్గ నేతలు గురువారం కలిశారు. ఉప్పల్ ఎమ్మెల్యే బండారి లక్ష్మారెడ్డి ఆధ్వర్యంలో పలుపురు నేతలు కలిసి, కేటీఆర్‌ను సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు నర్సింహారెడ్డి, పలుపురు నేతలు పాల్గొన్నారు.

అభివృద్ధికి నిధులు మంజూరు చేయాలి

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ తదితరులు

ఘట్‌కేసర్,జనవరి2: ఘట్‌కేసర్ మున్సిపా లిటీ అభివృద్ధికి అదనపు నిధులు మంజూరు చేయాలని కోరుతూ గురువారం రాష్ట్ర మున్సి పల్ శాఖ మంత్రి శ్రీధర్ బాబును ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ పావని జంగయ్య యాదవ్ కలిసి కోరారు. మున్సిపాలిటీలో వేయబట్టనున్న రోడ్లు, డ్రైనేజీ, పార్కులు, విద్యుత్ సమస్యల పరిష్కారం వంటి పనులకు నిధులు మంజూరు చేయాలని కోరారు. అనంతరం ఘట్‌కేసర్ పట్టణంలో పెండింగ్‌లో ఉన్న రైల్వే బ్రిడ్జి పనులను వెంటనే పూర్తి అయ్యేలా చర్యలు తీసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి కలిసి కోరారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ మల్లేష్, నాయకు లు మహేష్ గౌడ్, మాజీ సర్పంచ్ గోపాల్ రెడ్డి, నాగరాజు, సంజీవరెడ్డి పాల్గొన్నారు.

రేపు వాహనాల వేలం

పోచారం ,జనవరి 2: పోచారం మున్సిపాలిటీ సురేందర్‌రెడ్డి నగర్‌లోని ఘట్‌కేసర్ ఎక్సైజ్ కార్యాలయంలో శనివారం వాహనాల వేలం పాటలు నిర్వహించనున్నట్లు సీఐ రవి తెలిపారు.ఎక్సైజ్ శాఖ పలు కేసులలో పట్టుబడిన 8 వాహనాలను పై అధికారులు ఆదేశానుసారం సురేందర్‌రెడ్డి నగరలోని కార్యాలయంలో ఉదయం 11 గంటలకు వేలం వేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఆసక్తి గత వ్యక్తులు వేలం పాటలలో పాల్గోనాలని సూచించారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలంగా తెలియజేయునది ఏమనగా నా క్లయింట్లు LIC హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్, వారి ఒక ఏరియా ఆఫీస్ ఘట్కేసర్ వద్ద ఉన్న వారు తెలంగాణ రాష్ట్రం, మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లా, కీసర మండలం, నాగారం గ్రామం మరియు మున్సిపాలిటీ, ఫేజ్-II, శ్రీ స్వామి అయ్యప్ప కాలనీ వద్ద గల, సర్వే నెం.85/1లో గ్రౌండ్ ఫ్లోర్‌లో ఆర్సీసీ రూఫ్ 678.77 చ.అ. బిల్టప్ ఏరియాతో, 100 చ.గజాలు విస్తీర్ణం, ప్లాట్ నెం.1 పార్ట్ మరియు 6 పార్ట్‌పై సగం పూర్తయిన నివాస ఇండిపెండెంట్ ఇంటికి సంబంధించి రాజు వెంతకు అడ్వాన్స్ ఇచ్చుటకు ఫైల్ నెం. 70060300007 74లో రుణం పరిశీలించుటకు ప్రతిపాదిస్తున్నారు. లింక్ డాక్యుమెంట్/లలో బకి అనగా శ్రీమతి పెట్టెరి ధన లక్ష్మి పేరున సొర్వేరు చిట్టారయ్య మరియు ఇతరులచే ఎగ్జిక్యూట్ చేయబడిన, డాక్యుమెంట్ నెం.1178/2009గా ఎస్ఆర్ఓ, కీసర సమక్షంలో నమోదైన, 02-03-2009 తేదీనాటి సేల్‌డీడ్ పోయినది మరియు దొరకలేదని నా క్లయింట్లకు తెలియజేయడం జరిగినది.

సదరు ఆస్తికి సంబంధించి ఏవిధమైన క్లెయిమ్‌లు లేదా నా క్లయింట్లచే అడ్వాన్స్ చేయబడే రుణం కొరకు ఏదేని అభ్యంతరం కలిగిన ఎవరైనా వ్యక్తి/వ్యక్తులు ఈ నోటీసు ప్రచురణ తేదీ నుండి 15 రోజులలోగా వ్రాతపూర్వకంగా వాటిని దిగువ సంతకం దారుకు తెలియజేయవలెను. లేనిచో జి.జయంత్ రెడ్డి మరియు శ్రీమతి సూది రెడ్డి సౌమ్య పేరున రుణ దరఖాస్తును నా క్లయింట్లు పరిశీలిస్తారు. ఆ తరువాత తెలిపే ఎట్టి అభ్యంతరాలు పరిశీలించబడవు మరియు రద్దుచేసుకున్నట్లుగా భావించబడును.

సం/- **బి. సాయిరాం కృష్ణ,** అడ్వకేట్
ఆఫీస్: నెం.9, రెండవ అంతస్తు, శ్రీనాథ్ కాంప్లెక్స్, తాజ్‌మహల్ హోటల్ ఎదురుగా, ఎసిడి రోడ్, సికింద్రాబాద్, నివాసం: ప్లాట్ నెం. 50, సౌజన్య కాలనీ, బోయిన్‌పల్లి, సికింద్రాబాద్ కంటోన్మెంట్,
సెల్: 9849330409, 9849434951

డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలి

గ్రేటర్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న కార్పొరేటర్ బన్నాలగీతాప్రవీణ్‌ముదిరాజ్

ఉప్పల్, జనవరి 2: ఉప్పల్ సర్కిల్ జీహెచ్ఎంసీ మైదానంలో మద్యంతో కూడిన ప్రైవేట్ ఈవెంట్‌కు అనుమతి ఇచ్చిన ఉప్పల్ డిప్యూటీ కమిషనర్‌పై చర్యలు తీసుకోవాలని చిలుకానగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీతాప్రవీణ్ ముదిరాజ్ కోరారు. ఈ మేరకు జీహెచ్ఎంసీ కమిషనర్ ఇలంబర్తికి గురువారం వినతిపత్రం అందజేశారు. ఉప్పల్ మైదానంలో ఇప్పటివరకు మద్యంతో కూడిన అనుమతులు ఇవ్వలేదన్నారు. ప్రభుత్వ స్థలాల్లో ప్రైవేట్ వ్యక్తులకు అనుమతి ఇవ్వొద్దని కోరారు. మైదానంలో క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలు, తదితర ప్రొగ్రామ్స్ మాత్రమే అనుమతి ఇవ్వాలన్నారు. ఇలాంటి సమస్యలకు కారణమైన వారిని సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. మైదానంలో మద్యం బాటిళ్లు వదిలి వేయడం, చెత్తను తీయకపోవడం, వాకర్స్‌కు ఇబ్బంది కలిగించేలా పరిసరాలను అపరిశుభ్రం చేయడం దారుణమన్నారు.

జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీలకు విద్యార్థి ఎంపిక



విద్యార్థి భాస్కర్‌రెడ్డిని అభినందిస్తున్న ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ, ఉపాధ్యాయులు.

శామీర్‌పేట, జనవరి 2: జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచి రాష్ట్రానికి, స్కూల్‌కు మంచి పేరు తీసుకురావాలని తెలంగాణ మైనార్టీ గురుకుల బాలుర పాఠశాల, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఎం.కృష్ణ అన్నారు. అథ్లెటిక్స్ 5 కేఎం రాష్ట్ర స్థాయి అండర్ -19 పోటీల్లో వి.భాస్కర్‌రెడ్డి ద్వితీయ స్థానంలో నిలిచాడని తెలిపారు. విద్యార్థిని గురువారం పాఠశాలలో అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జార్ఖాండ్ రాష్ట్రంలోని రాంచీలో ఈనెల 5 నుంచి 8వ తేదీ వరకు జరిగే జాతీయ స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పీడీ సురేందర్, పీఈటీ వెంకటేశ్, విద్యార్థులు పాల్గొన్నారు.

సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలి

జవహర్‌నగర్: ఈనెల 19న జరిగే సీపీఐ శతజయంతి ఉత్సవాలను జయప్రదం చేయాలని జిల్లా కార్యవర్గ సభ్యుడు తోటపల్లి శంకర్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం జవహర్‌నగర్‌లోని దళిత భవన్‌లో దర్శనం యాదగిరి అధ్యక్షతన కాప్రా మండల సమితి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా తోటపల్లి శంకర్ హాజరై.. ఇటీవల మృతి చెందిన సీపీఐ నాయకులు ఎన్.బాలమల్లేష్, కృష్ణమూర్తి చిత్రపటాలకు నివాళులర్పించారు.

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు ప్రారంభం

అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులను పరిశీలిస్తున్న మాజీ ఎంపీటీసీ అశోక్‌రెడ్డి,కార్యదర్శి వేణుగోపాల్.

శామీర్‌పేట, జనవరి 2: ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండి పని చేస్తానని మజీద్‌పూర్ మాజీ ఎంపీటీసీ సరసం అశోక్‌రెడ్డి అన్నారు. ప్రజయ్ హోమ్స్ కాలనీలో అసంపూర్తిగా మొగిలిపోయి న డ్రైనేజీ పనులతో కాలనీలోని దాదాపు 100ఇండ్ల ప్రజలు,ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు. విషయాన్ని గుర్తించిన అశోక్‌రెడ్డి తన సొంత ఖర్చులు రూ.50 వేలతో పనులను గురువారం పంచాయతీ కార్యదర్శి వేనుగోపాల్, తుంకి రమేశ్‌లతో కలిసి పనులను పునఃప్రారంభించారు. దీంతో కాలనీ వాసులు, ప్రయాణికులు హర్షం వ్యక్తం చేశారు.

నేడు విద్యుత్ సరఫరా బంద్

ఘట్‌కేసర్, జనవరి 2: ఘట్‌కేసర్, అంకుషాపూర్ విద్యుత్ సబ్ స్టేషన్ల పరిధిలో శుక్రవారం ఘట్‌కేసర్ 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలో ఘట్‌కేసర్ టౌన్, శివారెడ్డిగూడ, ఘనపూర్, యంనంపేట్‌లో ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు, అంకుషాపూర్ 33/11 కేవి సబ్ స్టేషన్ పరిధిలో ఎన్ఎఫ్‌సీనగర్, మాదారం, అంకుషాపూర్, చందుపట్లగూడ, బొక్కోనిగూడ, ఎదులాబాద్‌లో మధ్యాహ్నం 2 నుంచి సాయంత్రం 5 గంటల వరకు విద్యుత్ సరఫరాను నిలిపిసేస్తున్నందున వినియోగదారులు సహకరించాలని ఏఈ బి యశ్వంత్ కుమార్ రెడ్డి కోరారు.

యువతి అదృశ్యం

జానకి(ఫైల్)

నేరేడ్‌మెట్, జనవరి 2:యువతి అదృశ్యమైన ఘటన నేరేడ్‌మెట్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. ఎస్సై చంద్రశేఖర్ కథనం ప్రకారం.. సుధానగర్‌కాలనీలో నివాసం ఉంటున్న జాన కి (20) ఈనెల 1న ఉదయం ఇంటినుంచి తన పనిచేసే కర్రీ పాయింట్‌కు వెళ్తున్నానని చెప్పి బయటికి వెళ్లింది. తిరిగి ఈ రోజువరకు ఇంటికి చేరుకోలేదు. కుటుంబ సభ్యులు ఆమె కోసం వెతికినా ఆచూకీ లభించలేదు. గురువారం కుటుంబ సభ్యులు నేరేడ్‌మెట్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకొని విచారిస్తామని తెలిపారు.

సెక్యూరిటీ గార్డుపై దుండగుల దాడి

శామీర్‌పేట, జనవరి 2: కళాశాల సెక్యూరిటీ గార్డుపై గుర్తు తెలియని దుండగులు దాడి చేసి పరారీ అయ్యారు. ఈ సంఘటన శామీర్‌పేట పోలీస్ స్టేషన్ పరిధిలో గురువారం ఆలస్యంగా వెలుగు చూసింది. పోలీసుల కథనం ప్రకారం..షేక్ షరీక్ కొంతకాలంగా తూంకుంటలోని విశ్వవిశ్వాని కళాశాలలో సెక్యూరిటీ గార్డుగా పనిచేస్తున్నాడు. ఈనెల 1న కారులో వచ్చిన ఇద్దరు గుర్తు తెలియని వ్యక్తులు కళాశాల గేటు తెరవాలని డిమాండ్ చేశారు. సెక్యూరిటీ గార్డు కళాశాల సమయం ముగియడంతో తెరవలేమని చెప్పాడు. దీంతో ఆ వ్యక్తులు సెక్యూరిటీ గార్డుపై కర్రలతో దాడి చేసి పరారయ్యారు. గాయపడిన సెక్యూరిటీ గార్డును 108 అంబులెన్స్‌లో తూంకుంటలో ఓ దవాఖానకు తరలించారు. సమాచారం అందుకున్న పోలీసులు పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

గోవులను తరలిస్తున్న డీసీఎం డ్రైవర్‌పై దాడి

ఆరుగురిపై కేసు

ఘట్‌కేసర్, జనవరి 2: డీసీఎంలో గోవులను తరలిస్తున్న డ్రైవర్‌పై దాడి చేసిన ఆరుగురిపై కేసు నమోదైన ఘటన ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ పరిధిలో బుధవారం రాత్రి జరిగింది. ఘట్‌కేసర్ పోలీసుల కథనం ప్రకారం...యాదాద్రి భువనగిరి జిల్లా నుంచి నగరానికి డీసీఎంలో గోవులను తరలిస్తున్న విషయం తెలుసుకున్న ఘటకేసర్‌కు చెందిన వినయ్ కృష్ణ యాదవ్, మేడిపల్లికి చెందిన పవన్‌లు డీసీఎంను వెంబడిస్తూ వచ్చారు. ఘట్‌కేసర్ పట్టణంలోని బైపాసు రోడ్డు వద్దకు రాగానే డీసీఎంను ఆపేందుకు యత్నించగా ఆపకుండా తప్పించుకుని పారిపోయేందుకు యత్నించారు. దీంతో బైక్‌లు అడ్డుపెట్టి డీసీఎంను ఆపారు. డీసీఎంలో నుంచి బహదూర్‌పూర్‌కు చెందిన డ్రైవర్ మహమ్మద్ ఓమర్ ఖురేసీ(30) దిగి మాట్లాడుదామని చెప్పునే వాహనాన్ని అక్కడి నుంచి పంపిం చాడు. దీంతో ఆగ్రహానికి గురైన వినయ్ కృష్ణ యాదవ్, పవన్ కల్యాణ్, వారి అనుచరులు కాళిసింగ్, దీపక్ సింగ్, కేదర్ సింగ్, పవన్‌రెడ్డి తో పాటు మరికొంత మంది కలిసి మహ్మద్ ఓమర్‌పై దాడి చేశారు.దీంతో తీవ్రగాయాలు కావటంతో మహ్మద్ ఓమర్ పోలీసులను ఆశ్రయించి ఫిర్యాదు చేశాడు. బాధితుడి ఫిర్యాదు మేరకు ఆరుగురి నిందితులపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవడంలో ప్రభుత్వం విఫలం

ఘట్‌కేసర్ పోలీసు స్టేషన్ వద్ద మాట్లాడుతున్న మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి తదితరులు

ఘట్‌కేసర్, జనవరి 2: గోవుల అక్రమ రవాణాను అడ్డుకోవటంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని మాజీ ఎంపీపీ సుదర్శన్ రెడ్డి విమర్శించారు. ఘట్‌కేసర్ పోలీస్ స్టేషన్ వద్ద గురువారం ఆయన మాట్లాడుతూ గోవులను అక్రమంగా తరలించడాన్ని అడ్డుకున్న యువకులను పోలీసులుఅరెస్టు చేయటంతో పాటు ఎంఐఎం ఎమ్మెల్సీ రహమత్ బేగ్ ఖాద్రీ మరికొంత మంది కార్పొరేటర్లు దౌర్జన్యం చేయడం దారుణమన్నారు. పోలీస్ స్టేషన్‌లో యువకులను భయభ్రాంతులకు గురి చేసిన ఎమ్మెల్సీ రహమత్ బేగ్ ఖాద్రీ ఆయన అనుచరులపై కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు.గోవధపై రాష్ట్ర ప్రభుత్వాలకు స్పష్టమైన సుప్రీం కోర్డు ఆదేశాలు ఉన్నప్పటికీ ఓటు బ్యాంక్ రాజకీయాల కోసం ప్రభు త్వం చర్యలు చేపట్టడం లేదని విమర్శించారు. గోవులను కాపాడే ప్రయత్నం చేసిన యువకులపై పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ నాయకులు పాల్గొన్నారు.

దైవదర్శనానికి వెళ్లి వచ్చేసరికి ఇల్లు గుల్ల

బంగారు నగలు, వెండి, నగదు చోరీ

పీర్జాదిగూడ, జనవరి2: దైవదర్శనానికి వెళ్లి వచ్చేసరికి ఇంటి తాళాలు పగలగొట్టి బంగారు నగలు, వెండి వస్తువులు, నగదును దొంగలు ఎత్తుకెళ్లిన ఘటన మేడిపల్లి పోలీస్టేషన్ పరిధిలో చోటు చేసుకుంది. పోలీసులు, స్థానికుల కథనం ప్రకారం....ఘట్‌కేసర్ మండలం కాచవాని సింగారం కాంతిదీప కాలనీలో నివాసం ఉంటున్న ఎం. యుగేంధర్ ప్రైవేటు ఉద్యోగి. మూడు రోజుల క్రితం కుటుంబసభ్యులతో కలిసి దైవదర్శనానికి తిరుపతికి వెళ్లారు. తిరిగి బుధవారం వచ్చి చూసేసరికి ఇంటి తాళం పగలగొట్టి ఉండడం చూసి లోపల వెళ్లి చూసేసరికి 5తులాల బంగారు గొలుసు, 40 తులాల వెండివస్తువులు, రూ. 50 వేల నగదు కనిపించలేదు. అదే కాలనీలో నివాసం ఉంటున్న మధు స్థానికంగా క్యాబ్ డ్రైవర్‌గా పని చేస్తున్నాడు. క్రిస్మస్ పండుగకు ఊరికి వెళ్లి వచ్చే చూసేసరికి 20 తులాల వెండి వస్తువులు చోరీకి గురైనట్లు తెలుసుకున్న ఇద్దరు బాధితులు గురువారం మేడిపల్లి పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

పిల్లలతో సహా తల్లి అదృశ్యం

జ్యోతి అమె కుమారులు జశ్వంత్, యశ్వంత్, గాయత్రి(ఫైల్)

జవహర్‌నగర్, జనవరి 2: భార్యభర్తలు గొడవ పడి భార్యపిల్లలతో సహా అదృశ్యమైంది. ఈ సంఘటన జవహర్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధి బాలాజీనగర్‌లో చోటుచేసుకుంది. ఎస్‌హెచ్‌వో సైదయ్య కథనం ప్రకారం... జవహర్‌నగర్ కార్పొరేషన్ చంద్రపురికాలనీలో సబావత్ రాజు, భార్య జ్యోతి, కుమారులు జశ్వంత్(10), యశ్వంత్(8)తో కలిసి నివసిస్తున్నారు. డిసెంబర్ 31న భార్యాభర్తల మధ్య ఆర్థిక విషయాల్లో గొడవ చోటుచేసుకుంది. ఈ క్రమంలో జ్యోతి(29) పిల్లలను తీసుకుని ఇంటి నుంచి బయటకు వెళ్లి ఇంత వరకు తిరిగిరాలేదు. ఇంటి వచ్చి రాజు చూడగా భార్య, పిల్లలు కనిపించలేదు. దీంతో వారి ఆచూకీ వెతికినా సమాచారం లభించలేదు. ఈ మేరకు కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

హోటల్ మేనేజ్‌మెంట్ విద్యార్థి...

యువతి అదృశ్యమైంది. జవహర్‌నగర్ కార్పొరేషన్ జ్యోతిరావుపూలే కాలనీలో డెరింగుల శివ, భార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడితో కలిసి నివసిస్తున్నారు. శివ పెద్ద కుమార్తె గాయత్రి (17) ఓ కళాశాలో హోటల్ మేనేజ్‌మెంట్ మొదటి సంవత్సరం చదువుతోంది. ఈనెల 1న ఇంట్లో చెప్పకుండా బయటకు వెళ్లిన గాయత్రి ఇంత తిరిగి రాలేదు. దీంతో ఆమె ఆచూకీ కోసం వెతికినా సమాచారం లభించలేదు. కుటుంబసభ్యులు పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

టీజీ సెట్ సర్టిఫికెట్ల జారీ ప్రారంభం

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: తెలంగాణ స్టేట్-స్టేట్‌లెవెల్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టీజీ సెట్) సర్టిఫికెట్ల జారీని అధికారులు గురువారం ప్రారంభించారు. గతేడాది మేలో విడుదల చేసిన నోటిఫికేషన్ ప్రకారం సెప్టెంబర్ 10 నుంచి మూడు రోజుల పాటు ఆన్‌లైన్ విధానంలో పరీక్షలను నిర్వహించారు. ఫలితాలను నవంబర్ 16న విడుదల చేశారు. ధ్రువపత్రాల పరిశీలన పూర్తైన అనంతరం సర్టిఫికెట్ల జారీని మొదలుపెట్టారు. ఓయూ పరిపాలనా భవనంలో నిర్వహించిన కార్యక్రమంలో అర్హత సాధించిన అభ్యర్థులకు ఓయూ వీసీ ప్రొఫెసర్ కుమార్, సెట్ మెంబర్ సెక్రెటరీ, ఓయూ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ నరేశ్‌రెడ్డి, ఓఎస్డీ ప్రొఫెసర్ జితేందర్ కుమార్ నాయక్ చేతుల మీదుగా సర్టిఫికెట్లను జారీ చేశారు. అర్హత సాధించిన అభ్యర్థులు తమ సర్టిఫికెట్లను సెట్ కార్యాలయంలో ఉదయం 10.30 గంటల నుంచి సాయంత్రం ఐదు గంటల వరకు ఒరిజినల్ అక్‌నాలెడ్జ్‌మెంట్ స్లిప్‌తో వచ్చి తీసుకోవచ్చని పేర్కొన్నారు.

బీఈ కోర్సుల పరీక్ష ఫీజు స్వీకరణ

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష ఫీజును స్వీకరించనున్నట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల బీఈ (ఏఐసీటీఈ) కోర్సుల మూడో సెమిస్టర్ మెయిన్ పరీక్ష ఫీజును ఈనెల 6వ తేదీలోగా సంబంధిత కళాశాలల్లో చెల్లించాలని చెప్పారు. ఈ పరీక్షలను ఈ నెలలోనే నిర్వహించనున్నట్లు తెలిపారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను త్వరలోనే వెల్లడిస్తామన్నారు. ఇతర వివరాలకు ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఎఫ్‌ఏ పరీక్ష తేదీల ఖరారు

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఎఫ్‌ఏ పరీక్ష తేదీలను ఖరారు చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. బీఎఫ్‌ఏ ఫొటోగ్రఫీ, అప్లైడ్ ఆర్ట్స్, పెయింటింగ్ కోర్సుల మూడు, ఐదు, ఏడు, తొమ్మిదో సెమిస్టర్ రెగ్యులర్ పరీక్షలను ఈనెల 7వ తేదీ నుంచి నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. పరీక్ష తేదీల పూర్తి వివరాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania.ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

బీఈ కోర్సుల రీవాల్యుయేషన్ ఫలితాల విడుదల

ఉస్మానియా యూనివర్సిటీ, జనవరి 2: ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని బీఈ కోర్సుల పరీక్ష రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు ఓయూ కంట్రోలర్ ఆఫ్ ది ఎగ్జామినేషన్స్ ప్రొఫెసర్ శశికాంత్ ఒక ప్రకటనలో తెలిపారు. అన్ని విభాగాల బీఈ (సీబీసీఎస్), బీఈ (నాన్ సీబీసీఎస్) కోర్సుల సెమిస్టర్ పరీక్షల రీవాల్యుయేషన్ ఫలితాలను విడుదల చేసినట్లు చెప్పారు. ఈ ఫలితాలను ఓయూ వెబ్‌సైట్ www.osmania. ac.inలో చూసుకోవచ్చని సూచించారు.

కార్పొరేటర్ నూతన శుభాకాంక్షలు

మల్లాపూర్, జనవరి 2 : 2025 నూతన సంవత్సరంలో ప్రజలంతా సుఖ సంతోషాలతో ఆనందంగా గడపాలని కార్పొరేటర్ పన్నాల దేవేందర్ రెడ్డి ఆకాంక్షించారు. గురువారం మల్లాపూర్ వార్డు కార్యాలయంలో జీహెచ్ఎంసీ కార్మికుల